జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల పరిశీలన

ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెద్దమందడి, జూన్ 11 ప్రభాతవార్త : పెద్దమందడి మండలంలోని చెంగమ్మాయిపల్లి అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కింద నీటి నిల్వ కోసం చేపడుతున్న ఫ్రెండ్స్ కందకాల తవ్వక పనులను కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి కార్మికుల హాజరు నమోదు ట్రెండ్స్‌ల తవ్వకాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న కూలీలతో నేరుగా మాట్లాడి పనుల స్వరూపం పని వేళలు ఎదురు అవుతున్న సమస్యలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఉపాధి హామీ పనుల ప్రదేశాల్లో కార్మికుల అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీరు, ప్రథమ చికిత్స నీడ వంటి సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పామ్ రెడ్డిపల్లిలో రహదారి నిర్మాణ పనుల పరిశీలన ... మండలంలోని కామ్రేడ్‌పల్లి గ్రామంలో పంరెడ్డిపల్లి నుంచి బలిజపల్లి ఎంఎన్ఆర్ఇజిఎస్ కింద చేపడుతున్న రహదారి నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేయడంతో పాటు మరింత మంది కార్మికులను సమీకరించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఉపాధిహామీ కింద ఈ తరహా పనులను ఇతర మండలాల్లో కూడా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేస్తూ పనుల్లో నాణ్యత పారదర్శకత పాటించాలని కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కేమియా నాయక్, డిఆర్డిఓ ఉమాదేవి, టిసిఎస్ఓ కాశీ విశ్వనాథ్, మండల స్థాయి అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

భవనాలు కడితే సరిపోతుందా..

పాలమూరు అభివృద్ధిపై సీఎంకు శ్రద్ధేది

బీఆర్ఎస్ బాటలోనే రేవంత్.. హామీలు గాలికి

రాబోయే ఎన్నికల్లో బీజేపీ

అధికారంలోకి వస్తుందని ధీమా : ఎంపీ డీకే అరుణ

మక్తల్‌టౌన్, జూన్11 ప్రభాతవార్త: ఉమ్మడిపాలమూరుజిల్లా అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రద్ధ చూపడం లేదని బీజేపీ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రులు పక్షపాతంతో వారి ప్రాంతాలను అభివృద్ధి చేసుకున్నారని, అన్నిరంగాల్లో వెనుకబడిన కరువుజిల్లా పాలమూరు అభివృద్ధిని రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు. మక్తల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గురువారం పర్యటించిన ఎంపీ డికె అరుణ, విశ్రాంత ఉద్యోగులైన సీనియర్ సిటిజన్లను వారి ఇళ్ల వద్దకు వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికలప్పుడు కేసీఆర్ ఆడిన గారడీ మాటలనే ప్రస్తుతం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్నారు. వారి బాటలో నడుస్తున్న సీఎం ఈ ప్రాంత అభివృద్ధిలో ఎందుకు అనుసరించడం లేదు? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే రెండున్నరేళ్ల కాలం గడిచిపోయిందని, హామీలు తీర్చడానికి సమయం ఎక్కడిదని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్ తరహాలో తెలంగాణలో భారీ మెజార్టీతో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జనాన్ని మభ్యపెట్టేందుకు కొత్తగా సాగునీటి ప్రాజెక్టులను తెరపైకి తెస్తున్నారని ఎంపీ అరుణ విమర్శించారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తే ఉమ్మడిపాలమూరుజిల్లా తాగు, సాగునీటి కష్టాలు తీరుతాయని, దానిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలన్నింటిలో సగం నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని, ఆ విషయం చెప్పేందుకు కాంగ్రెస్ నేతలకు ధైర్యం చాలడం లేదని అన్నారు. జిల్లాలో ప్రాజెక్టుల కింద ముంపునకు గురైన గ్రామాల ప్రజలకు పునరావాసం, భూసేకరణ, నష్టపరిహారం సమస్యలు ఎక్కడవేసిన గొంగళిలాగే అక్కడే ఉండిపోయాయని, దానిపై మంత్రులు, సీఎం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రతన్ పాండు రెడ్డి, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, లక్ష్మీబలరాం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కర్ని స్వామి, భాస్కర్, ఎం.వెంకట్, రాములు, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ్ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

కళ్యాణలక్ష్మి పేదలపాలిట వరం

ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్

165 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

పాల్గొన్న డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి

మహబూబ్‌నగర్, జూన్11 ప్రభాతవార్త: పేదల పాలిట వరంగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన 165మందిలబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను నగర డిప్యూటీమేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆడపిల్ల పెళ్లి చేయడం అనేది పేద కుటుంబాలకు పెద్దభారమని చెప్పారు. పెళ్లి అనంతరం ఆర్థికఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మున్సిపాలిటీగాఉన్న మహబూబ్‌నగర్‌ను మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేయడమే కాకుండా ముఖ్యమంత్రిని ఒప్పించి వేలకోట్ల రూపాయలను తెచ్చి మన మహబూబ్‌నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారు చెప్పారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తుందని చెప్పారు. ప్రధానంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో మహిళల పేరుతోనే అనేక పథకాలు అమలు చేయడమే కాకుండా, ప్రతి పేద ఇంటి అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ ప్రతి ఇంట్లో వెలుగు నింపుతున్నామని పేర్కొన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళాసంఘాలద్వారా సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు తాహెర్, గులాం జహీర్, ఫక్ర, మజ్జీద్, నాయకులు అజ్మత్ అలి, ఖాజా పాషా, మోసిన్, మోయిజ్, అలీం, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



ప్రైవేట్ పాఠశాలలతో పరేషాన్

మండలంలో పెరిగిపోతున్న బుక్స్ దందా

భారమవుతున్న విద్యార్థుల చదువులు

బెంబేలెత్తుతున్న తల్లిదండ్రులు

పాఠశాలలకు చేరుకున్న పాఠ్యపుస్తకాలు

నవాబుపేట, జూన్ 11 ప్రభాతవార్త : ప్రైవేటు పాఠశాలలు పెట్టిన షరతులకు ఫీజులకు విద్యార్థుల చదువులు భారంగా మారి తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. మా స్కూల్ లోనే బుక్కులు కొనాలని యూనిఫామ్స్ తీసుకోవాలని కండిషన్‌లు పెట్టడంతో విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు.

పడగలెత్తిన ప్రవేట్ స్కూల్ ఫీజులు..

నవాబుపేట మండల కేంద్రంలో దాదాపు 6 నుండి ఏడు ప్రైవేటు పాఠశాలలు కనీస వసతులు లేకున్నా అధికారులను మభ్యపెట్టి పాఠశాలల పేరు రిజిస్ట్రేషన్ చేయించుకుని పిల్లల చదువులతో తల్లిదండ్రుల జీవితాలతో ఆడుకుంటున్నారు.

కనీస వసతులు లేవు...

మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఏ ఒక్క స్కూల్లో కూడా కనీస వసతులు నియమ నిబంధనలు లేకుండా, కనీసం మరుగుదొడ్లు ఆడుకునే ఆటస్థలం లేకున్నా విద్యార్థులకు తగినన్ని తరగతులు లేకున్నా పాఠశాలలు నడుపుతుండటంపై మండల వ్యాప్తంగా సర్వత్ర ఎలా అధికారులు కోరుకుంటున్నారు, చర్యలు తీసుకోకుండా ఇలా నడిపిస్తున్నారని, అధికారులపై గుర్రుమంటున్నారు. పాఠశాలల ఫీజులు రోజురోజుకూ ఆకాశాన్నంటి పెరుగుతూ ఉండటం, అన్నిటికంటే పాఠ్యాంశ పుస్తకాలు వారి వారి స్కూల్లోనే కొనుక్కోవాలని నిబంధన పెట్టడంతో తల్లిదండ్రులకు పిల్లల చదువులు భారంగా మారుతున్నాయి.

ఫీజు కట్టని విద్యార్థులకు అవమానం..

ఫీజులు కట్టని విద్యార్థులను సపరేటు కూర్చోబెట్టి ఎగ్జామ్స్ సమయంలో వారికి హాల్ టికెట్ ఇవ్వకుండా తరగతి విద్యార్థులతో వేరుచేసి విద్యార్థుల మనోభావాలను దెబ్బతీస్తున్నా రని కూడా ఎంతోమంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు చెప్పకనే చెప్తున్నారు.

లక్షల్లో బుక్స్ దందా...

మండల వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో ఇప్పటికే అకాడమిక్ ఇయర్ బుక్స్ ఆటోలలో, బొలెరో వాహనాల్లో గుట్టు చప్పుడు కాకుండా ప్రైవేట్ స్కూల్లలో బుక్స్ డంపు చేసుకున్నారు. స్కూలు విద్యార్థులకు రూ.5000 నుండి రూ.10000 వరకు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను యాజమాన్యాలు దోచేసుకుంటున్నారు. అడ్మిషన్ల సమయంలో ట్యూషన్ ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, రవాణా, ప్రత్యేక కార్యకలాపాలు, ఇతర రుసుముల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు నవాబుపేట మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆశను ఆసరాగా చేసుకుని కొన్ని విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యతరగతి, పేద కుటుంబాలు పిల్లల చదువుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు చెబుతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, ప్రైవేట్ పాఠశాలల ఫీజు నిర్మాణంపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ పెంచాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ఫీజుల విషయంలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రుల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తల్లిదండ్రులు అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చాలని ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వాధికారులు ఎన్ని అవగాహన సదస్సులు పెట్టిన బడిబాట కార్యక్రమాలు పెట్టిన కూడా ప్రైవేట్ పాఠశాలలపై మొగ్గుచూపడంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

విద్య ప్రతి చిన్నారి హక్కు..

కానీ విద్య పేరుతో అధిక ఫీజుల భారం తల్లిదండ్రులకు శాపంగా మారకూడదు. నాణ్యమైన విద్య అందుబాటు ధరల్లో అందరికీ చేరువ కావాలి" అని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. కనీస వసతులు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడిచే పాఠశాలలను మండల అధికారులు జిల్లా డీఈవో నవాబుపేట మండలంలోని క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణలు జరిపి పాఠశాలల రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని పలువురు వాపోతున్నారు.

14,759 బ్యాగుల యూరియా సిద్ధం

రైతులు ఆందోళన చెందొద్దు

యూరియా బుకింగ్ యాప్‌ను

ప్రారంభించిన రెవెన్యూ అదనపు

కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ

జిల్లాలో యూరియా కొరత లేదు

జిల్లా వ్యవసాయ శాఖ

అధికారి బి.వెంకటేష్

యూరియా బుకింగ్ యాప్‌ను ప్రారంభించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ

మహబూబ్‌నగర్, జూన్ 11 ప్రభాతవార్త: వానాకాలం సీజన్-2026కు అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతు లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ తెలిపారు. మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాంప్లెక్స్‌లోని జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ఖరీఫ్ సీజన్-2026కు సంబంధించి యూరియా యాప్"ను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యూరియా డిస్ట్రిబ్యూషన్ యాప్ ద్వారా రైతులు యూరియాను సులభంగా కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో రైతులు తమ పనులు మానుకుని యూరియా కోసం క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదని, ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు లేకుండా ఈ యాప్ ద్వారా జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న 250 అధీకృత ఎరువుల డీలర్ దుకాణాల్లో ఎక్కడైనా యూరియాను బుక్ చేసుకుని పొందవచ్చని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటే ష్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఏ మాత్రం లేదని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 14,759 బ్యాగులు (664 మెట్రిక్ టన్నులు) యూరియా యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మార్క్ ఫెడ్‌లో 5,868 మెట్రిక్ టన్నులు, కంపెనీ గోదాములో 2,339 మెట్రిక్ టన్నులు, హోలొసేల్ డీలర్ల వద్ద 306 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 8,513 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని వెల్లడించారు. జిల్లాలో కౌలు రైతులు, ఆర్ఓఎఫ్ఆర్ (ఆర్ఓఎఫ్ఆర్) రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియాను పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పారదర్శకంగా యూరియా సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్, ఏ.డి.ఏ (టెక్నికల్) బి. మాధవి, వ్యవసాయ అధికారి (టెక్నికల్) ఎం.ఎ. బాసిత్, ఇతర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

నాణ్యతతో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి...

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలన

- కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత ఉండాలి

-వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

కల్వకుర్తి, జూన్ 12 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు చెల్లింపులు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం ప్రక్రియ, ధాన్యం నాణ్యత పరీక్షలు పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్నిసౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రయోజనం ప్రతి అర్హ రైతుకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం లభించేలా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారుఅనంతరం కల్వకుర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన సామగ్రి, సాంకేతిక సహకారం లబ్ధిదారులకు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరలోనే తమ సొంత గృహాల్లో నివసించే అవకాశం కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారికి భద్రమైన నివాసం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కేవలం కాగితా లకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజల జీవన ప్రమాణా లను మెరుగుపరిచే విధంగా ఉండాలని, అందుకో సం అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పనుల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపి, వారి అవసరాలను ఎప్ప టికప్పుడు తెలుసుకుంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఎక్కడైనా సమస్య లు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికిచేరేలా అధికారులు ప్రత్యేకశ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్‌వెంట స్థానికసంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అహ్మద్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెటింగ్, ఐకెపి, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.

బస్సు యాత్రకు ఘన స్వాగతం

- తాడూరులో ప్రజా పాలన ప్రగతి నివేధిక బస్సు యాత్ర విజయవంతం

బస్సు యాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ మల్లురవి చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేధిక బస్సు యాత్రలో భాగంగా, ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో 2వ రోజు బస్సు యాత్ర తాడూరు మండల కేంద్రంలో ఘనంగా కొనసాగింది. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, మండల ప్రజలు వందలాదిగా తరలివచ్చి బస్సు యాత్రకు బ్రహ్మరథం పట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడమే ఈ బస్సు యాత్ర ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. తాడూరు మండల కేంద్రంలో ప్రచార రథానికి ప్రజలు ఘన స్వాగతం పలికి తమ మద్దతు తెలియజేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తాడూరు మండల ప్రజలు బస్సు యాత్రకు అందించిన అపూర్వ ఆదరణ కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, సర్పంచ్ మల్లయ్య, మండల అధ్యక్షులు యార రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి

నిధులను సద్వినియోగం చేసుకుంటేనే అభివృద్ధి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

వర్క్ షాప్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూన్ 11, ప్రభాతవార్త : గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకుంటే వివిధ నిధులను సద్వినియోగం చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో 2026.2027 ఆర్థిక సంవత్సరానికి గాను 16వ ఆర్థిక సంఘం -మిగతా3లో..

అప్లికేషన్ ఫీజును తగ్గించాలి

బీసీ సమాజ్ డిమాండ్

మోడల శ్రీనివాస్ సాగర్

మహబూబ్‌నగర్ జూన్ 11, ప్రభాతవార్త : నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గట్టి షాక్ ఇస్తూ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్స్ ఫీజును భారీగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పెంచడాన్ని వెంబడే తగ్గించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడిమహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్‌సాగర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో 200ఉన్నఫీజును ఏకంగా 1000కు పెంచిందని కొత్తగానోటిఫికేషన్స్‌వేసి 1000ఫీజును నిర్ణయించడడం నిరుద్యోగయువతకు మోయలేని భారాన్ని పెట్టిందని పోటీపరీక్షలకు దరఖాస్తు చేసుకునే వారినుంచి నయాపైసా తీసుకోబోమని అభయహస్తం మ్యానిఫెస్టోలో ప్రకటించి ఈరోజు నిరుద్యోగ యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.హాస్టల్స్‌లో అద్దె గదుల్లో ఉంటూ పూట గడవని పరిస్థితిల్లో అప్పులు చేస్తూ ఉంటున్న నిరుద్యోగ యువతకు ఫీజు పెంచడాన్ని పెద్ద గుదిబండలా మారిందని నిరుద్యోగుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే పెంచిన జాబ్ అప్లికేషన్ ఫీజు ను తగ్గించాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

ఈరోడ్డు మార్గంపై ఎన్నాళ్ళు నరక యాతన

కంకర తేలి పాద చారులు నడవలేని ఉప్పునుంతల, తాడురు ప్రధాన రహదారి

ఉప్పునుంతల తాడురు మార్గంలో పాదచారులు నడువలేని దుస్థితిలో ఉన్న కంకర రోడ్డు

ఉప్పునుంతల, జూన్ 11 ప్రభాతవార్త : పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుంటుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇచ్చిన హామీలు హామీల వరకే మిగిలిపోతున్నాయి. ఉప్పునుంతల నుంచి తాడూరు గ్రామానికి వెళ్లే మార్గంలో బిటి రోడ్డు కోసం కంకర పరిచినట్లు కనీసం పాదచారులు నడవలేని స్థితిలో స్థితిలో ఉన్న ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ఈ ప్రాంత వాసులు వారిపై దుమ్మెత్తి పోస్తున్నారు. బిటి తేలి కంకర రాళ్ళు తేలి నెలలు గడుస్తున్న కనీసం మొరం బోసిన నడవడానికి వీలుంటుందని ఈ ప్రాంత వాసులు వాపోతున్నారు. ఉప్పునుంతల నుంచి తాడూరు గ్రామానికి వెళ్లే ప్రజలు అచ్చంపేట మీదుగా పుల్జాల మీదుగా తాడురు గ్రామానికి చేరుకోవాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఉప్పునుంతల నుంచి తాడూరు కు వెళ్లే మార్గంలో ఉన్న కంకర రోడ్డుపై మొరం పోసి ఈ ప్రాంత వాసులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఏఎస్సై కుటుంబానికి విడో కార్పస్ ఫండ్

చనిపోయిన పోలీసు కుటుంబాలకు అన్ని వేళలా అండగా నిలుస్తాం : జిల్లా ఎస్పీ



ఏఎస్ఐ కుటుంబానికి చెక్కును అందజేస్తున్న జిల్లా ఎస్పీ

వనపర్తి, జూన్ 11, ప్రభాతవార్త: పోలీసు కార్పస్ విడో ఫండ్ పోలీసు కుటుంబాలలో ఆర్థిక భరోసా కల్పిస్తూ, సంక్షేమానికి కొత్త వెలుగులు నింపుతోందని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి తెలిపారు. గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో, జనవరిలో బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా వనపర్తి జిల్లా పానుగల్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తు మరణించిన రాందాస్ భార్య లావణ్యకు జిల్లా ఎస్పీ పోలీసు విడో కార్పస్ ఫండ్ కింద రూ.లక్ష రూపాయ ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసుశాఖ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ద్వారా వారికి అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను సాధ్యమైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా మరణించిన పోలీసు కుటుంబ సభ్యుల స్థితిగతులను తెలుసుకుని, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను ఆరా తీశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాల సంక్షేమం పోలీసుశాఖ ప్రధాన బాధ్యతగా భావిస్తూ, వారికి నిరంతరం సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ కూడా త్వరితగతిన అందేలా కృషి చేయాలని కార్యాలయ ఏఓ కు జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ఏ.ఓ సునందన, సూపరింటెండెంట్ ఇంతియాజ్ , మరణించిన ఏఎస్సై రాందాస్ భార్య లావణ్య , కూతురు నిఖిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులకు అవగాహన

బడిబాట కార్యక్రమంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్, జూన్ 11 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతోందని, బడి ఈడు కలిగిన ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గోలపల్లి సర్పంచ్ సూర్యకుమార్ తల్లి దండ్రులకు పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గోలపల్లి గ్రామంలో బడి ఈడు కలిగిన విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన బోధన వంటి సౌకర్యాలను వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసులు,ఉపాధ్యాయురాలు ఇందిరా,ఏఏపిసి చైర్మన్ బాలసుధమ్మ తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో ఇంటింటికీ తిరిగి డ్రాపౌట్స్ లేకుండా అందరినీ బడిలో చేర్పించేలా కృషి చేస్తున్నట్లు హెచ్‌ఎం శ్రీనివాసులు తెలిపారు.

మీనాక్షి నటరాజన్‌పై బీజేపీ కుట్ర!

యువజన కాంగ్రెస్ జిల్లా ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్



గోపాల్ పేట్ జూన్ 11 ప్రభాతవార్త : తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షినటరాజన్ మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేసారు. ఈ నామినేషన్ ని రిటర్నింగ్ అధికారి తిరస్కరించడంలో బీజేపీ కుట్ర ఉందని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్ అన్నారు. తెలంగాణలో మీనాక్షినటరాజన్ పై కేసు ఉందనే సాకుతో రిజెక్ట్ చేశామంటున్న ఎన్నికల కమిషన్ బీజేపీ మోచేతి నీళ్ల తాగకుండా పూర్తి వివరాలు తెలుసుకోవాలని అన్నారు.తెలంగాణలో మీనాక్షి నటరాజన్ పై ఎలాంటి కేసు లేదని పిర్యాదు మాత్రమే ఉందన్నారు. క్రిమినల్ కేసు ఉందన్న బీజేపీ నాయకుడి కంప్లెంట్‌తోనే నామినేషన్‌ని ఎలా రిజెక్ట్ చేస్తారని దమ్ముంటే కేసు వివరాలు బయటపెట్టాలన్నారు. నటరాజన్‌పై పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు, ఆ ఫిర్యాదు తాలూకు అక్నాలెడ్జ్మెంట్ మాత్రమే ఉందని దీంతో నామినేషన్‌ని ఎలా రద్దు చేస్తారని అన్నారు. మోడీకి కాలం దగ్గర పడిందని రాహుల్ గాంధీకి భయపడి కాంగ్రెస్‌ను ఎలాగైనా అంతమొందించాలనే ఒక నీచపు ఆలోచనతోనే ఈ రోజు బీజేపీ ఎన్నికల కమిషన్‌తో కలిసి ఈ కుట్రలు చేస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని అన్నారు. మీనాక్షి నటరాజన్ సుప్రీంకోర్టును ఆశ్రాయించారని ఖచ్చితంగా కోర్టులో ఎన్నికల కమిషన్ బీజేపీ అసలు రంగు బయటపడుతుందని అన్నారు. తెలంగాణ నుంచే బీజేపీ పతనం మొదలవుతుందని, రాబోయే కాలం రాహుల్ గాంధీదే అన్నారు.

రాత్రివేళ నల్లమట్టి తరలింపు

హిటాచిలతో నల్లమట్టి తవ్వుతున్న దృశ్యం

నవాబుపేట, జూన్ 11 ప్రభాతవార్త : చీకటి పడ్డాక గుట్టు చప్పుడు కాకుండా హిటాచీలు ట్రాక్టర్లతో అధికారుల కళ్ళుగప్పి చెరువుకుంటలో నుండి అక్రమంగా నల్లమట్టి తరలిస్తూ కొందరు వ్యక్తులు సొమ్ము చేసుకుంటున్నారు. నవాబుపేట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ శివారులోని చెరువు కుంటలో గత రెండు రోజులుగా నల్లమట్టి తరలిస్తున్నారు. ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా ఎవరూ చూడకుండా రాత్రి అయ్యే సరికి నల్లమట్టి జెసిబి హిటాచిలతో ఇటుక దందా వ్యాపారులకు తరలిస్తున్నారు. తెల్లవారుజామున మళ్లీ యధావిధిగా బండ్లు ఆఫ్ చేసి తిరిగి సాయంత్రం వేళ చీకటి పడ్డాక యధావిధిగా నడుస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.

మిడ్‌డె మీల్స్ వర్కర్లకు శుచి,శుభ్రత అవసరం

- మిడ్‌డె మీల్స్ రిసోర్స్ పర్సన్ రవిచంచల సూచన



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న రవిచంచల

శిక్షణా కార్యక్రమానికి హాజరైన మిడ్‌డె మీల్స్ కార్మికులు,సహాయకులు

భూత్పూర్, జూన్ 11,ప్రభాతవార్త : పాఠశాలల్లో మిడ్‌డె మీల్స్ వర్కర్లు శుచి,శుభ్రతలతో ఉండి విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని మిడ్‌డె మీల్స్ రిసోర్స్ పర్సన్ రవిచంచల సూచించారు.గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిడ్‌డె మీల్స్ వర్కర్లకు ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో రవిచంచల పాల్గొని మిడ్‌డె మీల్స్ వర్కర్లు,సహాయకులకు పలు సూచనలు చేశారు.మధ్యాహ్న భోజనాన్ని తయారు చేసేప్పుడు అనుసరించాల్సిన పద్ధతులు,తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.వంట చేసేప్పుడు కార్మికులు తలకు తప్పనిసరిగా క్యాప్ పెట్టుకోవాలని,ముఖానికి మాస్క్ ధరించాలని,చేతిగోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలని సూచించారు.వంటగది పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతికార్మికుడు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.మిడ్‌డె మీల్స్ కార్మికులు సమయపాలన పాటించకుంటే చర్యలుతప్పవని కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్‌కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆనందమ్మ అన్నారు.విద్యార్థులకు రుచికరమైన వంటను తయారు చేయాలని సూచించారు.కార్యక్రమంలో సీఆర్‌పి ఠాగూర్‌తో పాటు ఉపాధ్యాయులు,మధ్యాహ్న భోజనకార్మికులు పాల్గొన్నారు.

తాటికొండలో..

భూత్పూర్ మండలం తాటికొండలో మధ్యాహ్న భోజన కార్మికులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు గురువారం మిడ్‌డె మీల్స్‌పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల జీహెచ్‌ఎం బైకాని బాలుయాదవ్ పాల్గొని మిడ్‌డె మీల్స్ కార్మికులకు పలు సూచనలు చేశారు.కార్మికులు హైజీనిక్ అలవాట్లు అలవరచుకోవాలని,వంట చేసేప్పుడు శుచి,శుభ్రత పాటించాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులతో పాటు రిసోర్స్ పర్సన్ చలపతి, తాటికొండ అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ మంజుల ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

వెల్టూర్‌లో బడిబాటపై ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ఉప్పునుంతల, జూన్ 11 ప్రభాతవార్త : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఉపాధ్యాయులు పిల్లల తల్లి తండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. గురువారం మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతున్నారు. ముఖ్యంగా మండలంలో ఇటీవల జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో పాల్గొన్న ఉపాధ్యాయులు గ్రామసభలో పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. అయ్యవారిపల్లి, పిరట్వాన్ పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామసభలో అధికారుల ముందు తమ పిల్లలను పాఠశాలల చేర్పించకపోతే మనుగడ పోతుందని కోరడం విశేషం. అదేవిధంగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆదేశిస్తున్నప్పటికీ మండలంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం పూర్తిగా విఫలం చెందారని చెప్పవచ్చు. తాడూరు, వెల్టూరు పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం నిత్యం ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహిస్తున్న తప్ప మిగిలిన గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించకపోవడం శోచనీయం. పాఠశాలలు పునః ప్రారంభం కానున్న సమయంలో ఇంత నిరక్ష్యం ఉంది అంటే ప్రభుత్వ పాఠశాలలో పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. ఉత్తీర్ణత శాతం 100 శాతం వచ్చింది కదా అని ఉపాధ్యాయులు భుజాలు తరుముకుంటున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పనిచేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ బడిబాట నిర్వహించడంలో పూర్తిగా విఫలం చెందారని చెప్పవచ్చు. మండలంలోని వెల్టూరు గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీడీ ప్యాకర్స్‌కు వేతనాలు పెంచాలి

మండల కేంద్రంలో ర్యాలీ చేపడుతున్న నాయకులు, కార్మికులు

చిన్నచింతకుంట, జూన్ 11 ప్రభాతవార్త : బీడీ ప్యాకర్స్ వేతనాలు పెంచాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ ప్యాకర్స్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) ఆధ్వర్యంలో గురువారం బీడీ పరిశ్రమకు కేంద్రమైన చిన్నచింతకుంటలో నిరవధికసమ్మెకు దిగినట్లు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్(టియుసిఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.ఎన్ దేవదానం,వనపర్తిజిల్లా కార్యదర్శి,ఉమ్మడి జిల్లా నాయకులు సి.రాజులు తెలిపారు. బీడీ పరిశ్రమలలో పనిచేస్తున్న బీడీ ప్యాకింగ్ వర్కర్స్‌కు తగిన వేతనం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎన్నో ఏళ్లుగా బీడీ ఫ్యాక్టరీలో పని చేస్తున్న ప్యాకర్స్ కు పిఎఫ్ సౌకర్యం కల్పించకపోవడం దారుణం అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్న పరిస్థితులలో చాలీచాలని వేతనాలు సరిపోక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీడీ పరిశ్రమ యజమాన్యాలు తక్షణమే బీడీ ప్యాకర్స్ యొక్క సమస్యలు పరిష్కరించి ప్రస్తుతం ఉన్న ధరల కనుగుణంగా వారికి వేతనాలు పెంచాలని, ప్యాకర్స్ కార్మికులకు పీఎఫ్ అమలు చేస్తూ పిఎఫ్ కార్డ్స్ ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారుడిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెను యధావిధిగా కొనసాగిస్తామని వారి హెచ్చరించారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ ప్యాకర్స్ వర్కర్స్ యూనియన్(టి యు సి ఐ) అధ్యక్షులు గోపిరెడ్డి, ఉపాధ్యక్షులు సుందర్, ప్రధాన కార్యదర్శి బ్రహ్మం,సహాయ కార్యదర్శి రవి, కోశాధికారి కురుమూర్తి, సభ్యులు, గుండన్న, రామచంద్రి, ఇక్బాల్, కృష్ణయ్య గౌడ్, బీస్, కురుమూర్తి, ఎల్లన్న,మాల శేఖర్, రాజు,భరత్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ప్రతి చిన్నారి పాఠశాలలో ఉండాలి .. పనిస్థలాల్లో కాదు,,



బాల కార్మికుల నిర్మూలన అవగాహన వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ

వనపర్తి, జూన్ 11, ప్రభాతవార్త : బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, స్వేచ్ఛాయుత బాల్యం అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. అంతర్జాతీయ బాల కార్మికుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ పిల్లల బాల్యాన్ని, వారి భవిష్యత్తును దోచుకునే సామాజిక దురాచారం ప్రతి చిన్నారి విద్యను అభ్యసిస్తూ ఆనందంగా ఎదిగే హక్కు కలిగి ఉన్నారు. బాల కార్మికులను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి వారిని విద్యా ప్రవాహంలోకి తీసుకురావడానికి ప్రతి పౌరుడు సహకరించాలి, బాల కార్మిక రహిత సమాజ నిర్మాణమే నిజమైన అభివృద్ధికి నాంది, పిల్లల చేతుల్లో పనిముట్లు కాకుండా పుస్తకాలు ఉండేలా అందరం బాధ్యతతో పనిచేస్తూ బాల్యాన్ని కాపాడి బాల కార్మికత్వాన్ని నిర్మూలిద్దామని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమశాఖ అధికారి సుధారాణి, వనపర్తి జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు, చిన్నమ్మ తామస్, జిల్లా బాలల సంరక్షణ అధికారి, రాంబాబు, సఖి సెల్టర్ అడ్మినిస్ట్రేటర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

రైతుల గోస పట్టించుకోరా?

క్రషర్ ఆపాలని తాండ రైతుల వినతి

ఆపకపోతే టెంట్లు వేసి ధర్నా చేస్తాం

వినతి పత్రం సమర్పిస్తున్న గ్రామస్తులు

నవాబుపేట, జూన్ 11 ప్రభాతవార్త : చౌడూరు క్రషర్ వల్ల రైతులు నష్టపోతున్నారని రైతుల పట్టించుకోకుండా క్రషర్ నడిపితే క్రషర్ ముందు టెంట్ వేసి ధర్నా చేపడతామని మెట్టుగడ్డ తండా సర్పంచ్ డిప్యూటీ సర్పంచ్ లక్ష్మణ్ డిప్యూటీ సర్పంచ్ శ్రీను గ్రామ రైతులు నాయకులు క్రషర్ సిబ్బందికి క్రషర్ పనులు వెంటనే ఆపాలని నోటీసులు అందజేశారు. గురువారం నవాబుపేట మండల పరిధిలోని మెట్టుగడ్డ తాండ రైతుల పొలాల్లో పంటలు పండించకుండా వ్యవసాయం చేయకుండా క్రషర్ వల్ల వచ్చే దుమ్ము ధూళితో వ్యవసాయ పంటలు వేయకుండా నష్టపోతున్నామని క్రషర్‌లో బ్లాస్టింగ్లు చేసే టైంలో బ్లాస్టింగ్ ప్రభావం తాండ వాసుల ఇళ్లల్లోకి ప్రభావం చూపి ఇంటి గృహాలు పగుళ్ల వచ్చి గోడలు పడిపోయే ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్నారు. క్రషర్ చుట్టుపక్కల తండావాసులు, వ్యవసాయ భూములు అధికంగా ఉన్నాయని పంటలు పండించుకోకుండా క్రషర్ వల్ల నష్టపోతున్నామని క్రషర్ పనులు ఆపకపోతే టెంట్లు వేసి ధర్నా చేపడతామని అన్నారు. గ్రామస్తులు రైతులు గ్రామ ప్రజాప్రతినిధులు కలిసి క్రషర్ సిబ్బందికి రైతుల సమస్యలు తీర్చే వరకు వారికి నష్టపరిహారం కట్టించే వరకు క్రషర్ పనులు బ్లాస్టింగులు ఆపాలని నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో మెట్టుగడ్డ తండా సర్పంచ్ కేతావత్ లక్ష్మణ్, డిప్యూటీ సర్పంచ్ బాణావత్ శీనునాయక్, మాజీ ఉప సర్పంచ్ హర్యా నాయక్, బాబు, లక్ష్మణ్, పూర్యా, దేవుజా తదితరులు పాల్గొన్నారు.

ఇండియా ఆర్మీకి ఎంపికైన యువకుడిని సన్మానించిన ఎమ్మెల్యే

ఇండియన్ ఆర్మీకి ఎంపికైన మన్నే అనిల్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

ఉప్పునుంతల, జూన్ 11 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన మన్నే అనిల్ ఇండియన్ ఆర్మీ (అగ్నివీర్) కి ఎంపిక కావడంతో టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఘనంగా సన్మానించారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మన్నే రామస్వామి తనయుడు మన్నే అనిల్ ఉన్నత విద్య లో ఇంటర్ పూర్తి చేసి డిఫెన్స్ లో చేరి భారత సైన్యంలో పనిచేయాలని ఆసక్తితో 2025 లో జరిగిన నోటిఫికేషన్ ఆధారంగా ఇండియన్ ఆర్మీకి ఎంపిక కావడంతో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ (అగ్నివీర్)కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

గోడ పత్రిక విడుదల

గోడ పత్రిక విడుదల చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు

ఉప్పునుంతల, జూన్ 11 ప్రభాతవార్త : సెంట్రింగ్ రేట్లకు నిరసనగా రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల పిలుపు మేరకు తాపీ మేస్త్రీలు నిర్వహిస్తున్న సమ్మెను విజయవంతం చేయాలని గోడ పత్రిక విడుదల చేశారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మూడవత్ మూన్య ఆధ్వర్యంలో గోడ పత్రిక విడుదల చేశారు. గోడ పత్రిక విడుదల చేసిన వారిలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మూడవత్ మూన్య తోపాటు మేకల రామచంద్రయ్య, మల్లేష్ , మిఠాయి మల్లయ్య, బింగి శ్రీనివాసులు,మేకల కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంపర సేద్యంతో పంటల సాగు

పంట పొలాల్లో స్ప్రింక్లర్ల ద్వారా సాగు నీరు అందిస్తున్న రైతులు

ఉప్పునుంతల, జూన్ 11 ప్రభాతవార్త : వర్షాకాలం ప్రారంభ దశలోనే రైతులు సాగు చేస్తున్న పంటలకు వర్షాలు లేకపోవడంతో తుంపర సేద్యం ద్వారా పంటలకు సాగు నీరందించే ప్రయత్నం చేసుకుంటున్నారు. వర్షాకాలం ఈనెల ప్రారంభ దశలో కురిసిన వర్షాలకు రైతులు ఎంతో ఉత్సాహంతో పత్తి పంట సాగు చేసుకున్నారు. వరుణ దేవుడు కరునించక పోవడంతో రైతులు అన్నమో రామచంద్ర అంటూ బిందు సేద్యం సాగిస్తున్నారు.వర్షం లేక రైతులు సాగు చేసుకున్న పత్తి పంట మొలక దశలో ఎదుగుదల లేకపోవడంతో బిందు సేద్యం శరణ్యమని పత్తి పంట సాగుకు బిందు సేద్యం ద్వారా నీరందిస్తున్నారు. వర్షాకాలపు ప్రారంభ దశలో ఈ విధంగా ఉంటే పంట దిగుబడి బిందు సేద్యం పై ఆధారపడాల్సి ఉంటుందని రైతులు వాపోతున్నారు.

జన్మదిన సందర్భంగా మెడికల్ క్యాంప్

నవాబుపేట, జూన్11 ప్రభాతవార్త:నవాబుపేట మండల పరిధిలోని ఎనుమనుగండ్ల కాంగ్రెస్ నాయకులు కామునిపల్లి శేఖర్ రెడ్డి జన్మదినోత్సవసందర్భంగా గ్రామప్రజలకు యన్మన్‌గండ్ల, రుకంపల్లి, సీతమ్మతండా,తుక్యాతండా గ్రామస్తులకు హైదరాబాద్‌కు చెందినయశోద,మ్యాక్సీ విజన్ కంటిఆసుపత్రి ఆధ్వర్యంలో నేడు మెగా హెల్త్‌క్యాంప్ ఈశుక్రవారం నిర్వహించనున్నారు. ఆసుపత్రి వారు చేసే పరీక్షల్లో బీపీ, షుగర్,మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి,సాధారణ ఆరోగ్య సమస్యలు,కంటిచూపు బిఎంఐ పరీక్షలు చేయనున్నారు. గ్రామకాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సహకారంతో నిర్వహించే ఈ హెల్త్ క్యాంపును ప్రతి ఒక్కరు సద్వినియెగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

నేడు మక్తల్‌లో విద్యుత్ అంతరాయం

వినియోగదారులు సహకరించాలి: ఏఈ రామకృష్ణ

మక్తల్ టౌన్, జూన్ 12 ప్రభాతవార్త: మక్తల్ పట్టణ కేంద్రంలో నేడు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మక్తల్ విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సబ్ స్టేషన్‌లో లైన్ల మరమ్మతు పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.కావున పట్టణప్రజలు,విద్యుత్‌వినియోగదారులు,వ్యాపారసముదాయాల యజమానులు సహకరించాలని ఏఈ రామకృష్ణ కోరారు.అత్యవసర పనులకు ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన సదస్సు : కృషి విజ్ఞాన కేంద్రం

శ్రీరంగాపూర్, జూన్ 11 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండలం పరిధిలోని కంబాల పురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ప్రతి ఒక్కరు కూడా వరికి బదులుగా ఆరు తడిపంటలు మాత్రమే వేసుకోవాలి అధిక దిగుబడులు రాబట్టాలని ఆరుతడి పంటలలో నీటిని తక్కువగా ఉపయోగించడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని, నేల పరీక్షల ఆధారంగా సేంద్రియ ఎరువులను ఉపయోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనాపూర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ప్రొ॥ అనిత మాధవి ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కలిగించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పి.విజయకుమార్ రెడ్డి హాజరు కాగా రైతులు మహిళలు పాల్గొన్నారు.

వైరాలగుట్టను పర్యటక కేంద్రంగా మార్చాలి

పెద్దమందడి, జూన్ 11 ప్రభాతవార్త : పెద్దమందడి మండలంలోని పామ్‌రెడ్డిపల్లి శివారులో గల వైరల్ గుట్టను ఆధ్యాత్మిక పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని అదనపు కలెక్టర్ ఖిమ్యానాయక్ అన్నారు. బుధవారం వైరల్ గుట్టలు వెలసిన శివాలయాన్ని దర్శించిన ఆయన డిఆర్డిఓ ఉమాదేవి తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్ట చుట్టూ వేలాది మొక్కలు నాటి ప్రకృతి రమణీయంగా మార్చాలని డిఆర్డిఓ కు సూచించారు. గుట్టకు సంబంధించిన భూమి అక్రమణకు గురి కాకుండా హద్దులు ఏర్పాటు చేయాలని అక్కడే ఉన్న తహసిల్దారును ఆదేశించారు. అనంతరం ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేగారెడ్డి సొంత నిధులతో గుట్ట చుట్టూ రోడ్డు పనులు పూర్తి చేశారని త్వరలో గిరి ప్రదక్షి ణకు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆయన చేస్తున్న అభివృద్ధికి ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని అదనపు కలెక్టరుకు విన్నవించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తహసిల్దార్ మల్లికార్జున్, ఎంపీడీఓ పరిణీత పంచాయతీ కార్యదర్శి శ్రవంతి, సర్పంచ్ మంజుల, శ్రీశైలం, ఉప సర్పంచ్ రాములమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైరాల గుట్ట శివాలయంలో మొక్కు తీర్చుకున్న అదనపు కలెక్టర్ కిమ్మా నాయక్

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

ధన్వాడ, జూన్ 11 ప్రభాతవార్త : ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు గుర్తించి యజమానికి తిరిగి అప్పగించారు.ధన్వాడ గ్రామానికి చెందిన సంద బాలస్వామి తన సెల్‌ఫోన్‌ను మార్చి 8న పోగొట్టుకోవడంతో వెంటనే ధన్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఎస్సై వెంకటేష్ గౌడ్ పర్యవేక్షణలో కేంద్ర పరికర గుర్తింపు నమోదు వ్యవస్థ ద్వారా సెల్‌ఫోన్ అన్వేషణ చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ స్థాయి ఆపరేటర్ బి. రామాంజనేయులు సాంకేతిక సహకారంతో సెల్‌ఫోన్‌ను విజయవంతంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అవసరమైన ధృవీకరణ ప్రక్రియ పూర్తిచేసి జూన్ 11న యజమాని సంద బాలస్వామికి సెల్‌ఫోన్‌ను అప్పగించారు. తన పోగొట్టుకున్న సెల్‌ఫోన్ తిరిగి లభించడంతో బాధితుడు ఆనందం వ్యక్తం చేస్తూ పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సూచనలు:సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. కేంద్ర పరికర గుర్తింపు నమోదు వ్యవస్థలో వివరాలు నమోదు చేయించాలి. ప్రతి ఒక్కరూ తమ సెల్‌ఫోన్ ఐఎంఈఐ సంఖ్యను భద్రంగా ఉంచుకోవాలి. సమయానికి ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పోలీసులు తెలిపారు.

సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న దృశ్యం

మాలలకు విద్యను అందించడమే లక్ష్యం..

మాగనూర్, జూన్ 11 ప్రభాతవార్త: మాల సామాజిక వర్గానికి విద్యను అందించడమే అంతిమ లక్ష్యమని మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ నారాయణపేట్ జిల్లా ఉపాధ్యక్షులు పాలెం వెంకటయ్య అన్నారు. గురువారం మండలంలోని పుంజనూరు గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరసింహ, ఉపాధ్యక్షులుగా భీమేష్, ప్రధాన కార్యదర్శిగా మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజు కోశాధికారిగా పెద్ద భీమేష్ ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీను, మారెప్ప, సురేష్, నరసింహ, అంజప్ప, కీరప్ప, భారత్‌లు ఉన్నారు. జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బండారి చంద్రశేఖర్ మాట్లాడుతూ మాలలకు ప్రభుత్వ పథకాలు చేరడం లేదని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాలలు వెనుకబాటుతనానికి కారణం విద్య, వైద్యమేనని అన్నారు. మాలలకు రోస్టర్ పాయింట్స్‌లో చాలా అన్యాయం జరిగిందన్నారు. మాలలను చైతన్యం చేస్తూ వారికి విద్య, వైద్యం అందించేందుకు కమిటీ కృషి చేస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర కృష్ణ పాల్గొన్నారు.

గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న దృశ్యం

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

ఫర్టిలైజర్ షాపు తనిఖీల్లో అధికారులు

అచ్చంపేట జూన్ 11 ప్రభాతవార్త: రైతులకు సరఫరా చేసే విత్తనాల్లో కల్తీ జరిగితే చర్యలు తప్పవని నిబంధనలకు విరుద్ధంగా అమ్మిన వారిపై చట్టం చర్యలు తీసుకుంటామని ఎస్సై సద్దాం హుస్సేన్ మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య ఫర్టిలైజర్ షాపు యాజమానులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం అచ్చంపేట పట్టణంలో శ్రీనివాస ట్రేడర్స్ విత్తన, ఎరువుల దుకాణంలో రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దుకాణ యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. డీలర్లు తప్పనిసరిగా స్టాక్ బోర్డును ఏర్పాటుచేసి,అందులో నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు విక్రయించిన ప్రతిసారి బిల్లు ఇవ్వాలని, బిల్లుపై రైతు సంతకం, ఫోన్‌నంబర్ నమోదుచేయాలని ఆదేశించారు.ఎమ్మార్పీధర కంటే అధికధరలకు విక్రయాలు చేయరాదని,నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గడువు ముగిసిన విత్తనాలు, ఎరువులను విక్రయించరాదని స్పష్టం చేశారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వ్యాపారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ఈ తనిఖీల్లో అచ్చంపేట మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య, అచ్చంపేట ఎస్ఐ సద్దాం హుస్సేన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీల్లో అధికారులు

ఫర్టిలైజర్ దుకాణాలకు తనిఖీ

వెల్దండ, జూన్ 11 ప్రభాతవార్త:ఫర్టిలైజర్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు ఎరువులు, విత్తనాలు విక్రయించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ డివిజన్ అధికారి మంజుల సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ యుగేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శోభారాణి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువులు విత్తనాలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్తీ ఎరువులు విత్తనాలను ఎట్టి పరిస్థితిలో రైతులకు విక్రయించ రాదని, బోర్డుపై స్టాక్ వివరాలను నమోదు చేయాలని, ఎరువులు విత్తనాలు కొన్నవారికి రసీదులు తప్పకుండా అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ గణేష్ అన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

వాహనదారులకు , ప్రయాణికులకు అంతరాయం కలిగించారని కేసు నమోదు

ఉప్పునుంతల, జూన్ 11 ప్రభాతవార్త : మండలంలోని శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలోని లత్తి పూర్ గ్రామ శివారులోని కట్ట మైసమ్మ వద్ద ఎన్ హెచ్ 765 పై గురువారం అనుమతి లేకుండా రాస్తారోకో లత్తిపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి శాలివాహన కులస్తులైన ,దేవర్ల మల్లయ్య దేవర్ల రమేష్, దేవర్ల రవి, దేవరల వెంకటేష్ , దేవర్ల అంజన్నమ్మ, దేవర్ల సైదమ్మ, దేవర్ల అశ్విని, దేవర్ల రమణమ్మ, దేవర్ల మణెమ్మ,దేవర్ల సుధాకర్, దేవర్ల సాయిలు ,దేవర్ల విజయ్ తో పాటు మరికొంతమంది వ్యక్తులు కట్ట మైసమ్మ దేవాలయం లో కొబ్బరికాయల వ్యాపారం మొత్తం హక్కులు కుమ్మరి శాలివాహన కులానికి చెందాలని ఎటువంటి అనుమతి లేకుండా రోడ్డుపై అడ్డంగా బైటాయించి వాహనదారులకు అంతరాయం కలిగించి, ప్రయాణికులకు ఇబ్బంది కలిగించిన వ్యక్తులపై ఎస్ నమోదు చేసినట్లు ఉప్పునుంతల ఎస్ఐ పుట్ట మహేష్ గౌడ్ తెలిపారు.ఇక నుంచి అనుమతులు లేకుండా ఎక్కడ ఆందోళన చేపట్టిన వారిపై చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

రైతు ఆదాయపు బాటలో ఫామ్ ఆయిల్ తోటలు

సబ్సిడీ అందిస్తున్న ప్రభుత్వం , పామాయిల్ గెల టన్నుకు 23,850 ధర

వీపనగండ్ల జూన్ 11, ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో పామాయిల్ తోటలు రైతులకు మంచి ఆదాయం చూపిస్తుంది అని చెప్పవచ్చు. ఈ పామ్ ఆయిల్ గెలకు దాదాపు టన్నుకు ధర వచ్చేసి ప్రస్తుతము రూ23.850లు పలుకుతుంది అని హార్టికల్చర్ అధికారి కృష్ణయ్య తెలిపారు మే 2020 నా పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి అప్పట్లో 250 ఎకరాలలో నాటడం జరిగిందని 2022 23 సంవత్సరంలో 3 వేల ఎకరాలలో తోటలను నాటడం జరిగింది అటు తర్వాత మొదలైనటువంటి తోటలు క్రమేనా ఆరువేల ఎకరాలకు పెరిగింది అని ఆయన తెలిపారు. అయితే జిల్లాలో మొత్తం ప్రస్తుతము ఆరువేల ఎకరాలలో పామాయిల్ తోటలు నాటగా ప్రస్తుతం 2000 ఎకరాలలో ఉన్న తోటలు కాపుకు రావడం జరుగుతుంది ఇది 2025 మే నుండి 2026 ఏప్రిల్ వరకు తోటల గెల కటింగ్ కావడం జరిగిందని కృష్ణయ్య తెలిపారు. అయితే ఇది ప్రధానంగా జనవరి నుండి ఏప్రిల్ మధ్యలో కొద్దిగా కాపు తక్కువ వస్తుందని మిగతా సమయంలో కాపు ఎక్కువగా వస్తుందని రైతు పళ్ళ ధర్మారెడ్డి తెలిపారు అయితే ఇది ప్రధానంగా నీటిపై ఆధారపడి పంటని సాగునీరు ఎంత ఉంటే ఈ పంట అంత మెరుగ్గా వచ్చే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రధానంగా ఈ పంటకు రేటు కూడా రైతు ఆశించిన మేరకు 23 852 ధర పలుకుతుందని రైతు తెలిపారు అయితే పంట మొదలైనటువంటి నుండి ప్రతి 15 రోజులకు ఒకసారి గెలను కటింగ్ చేయవలసి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కటింగు చేసి నప్పుడల్లా 650 నుండి 750 టన్నుల వరకు కటింగ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీపనగండ్ల మండల కేంద్రంలో పళ్ళ ధర్మారెడ్డి అనే రైతు ఐదున్నర ఎకరాలలో పామాయిల్ తోటలు పెట్టడం జరిగింది ఆయన కు ఇప్పటివరకు దాదాపుగా రెండు లక్షల 86 వేల రూపాయలు ఆదాయం రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయనతో పాటు కంబాలాపురం గ్రామానికి చెందిన ఆనంద్ రెడ్డి అనే రైతు నాలుగున్నర ఎకరాలలో పంట వేయడం జరిగిందని 48 టన్నుల 290 కేజీలు కటింగ్ చేయడం జరిగిందని ఆయనకు తొమ్మిది లక్షల 58 వేల రూపాయలు రావడం జరిగిందని ఆయన తెలిపారు. తూముకుంట గ్రామానికి చెందిన రైతు శంకరరావు మూడు ఎకరాలలో 2020 సంవత్సరంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి మూడు ఎకరాల పొలంలో నాటడం జరిగిందని అయితే ఆయన ప్రస్తుతం వచ్చేసి 23 టన్నుల 700 కేజీలు తెంపడం జరిగిందని ఆయనకు దాదాపు నాలుగు లక్షల 61 వేల రూపాయలు ఆదాయం రావడం జరిగిందని ఆయన తెలిపారు ఈ రకంగా పామాయిల్ తోటల రైతులకు 15 రోజులకు ఒకసారి పంటను కోత చేయడం జరుగుతుందని కోత చేసిన వెంటనే కంపెనీలకు తరలించి వారి అకౌంట్లకు డబ్బులు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ రకంగా పామాయిల్ తోటల్లో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రైతులు ఇంట్రెస్ట్ పెట్టి మంచి సాగు చేసుకుంటే రైతుకు మంచి లాభాలు ఆదాయము అర్జించే పంటగా పామాయిల్ తోటలు ఉన్నాయని చెప్పవచ్చు. అయితే ఈ తోటలకు ఎకరాకు 4200 చొప్పున నాలుగు సంవత్సరాల వరకు సబ్సిడీ నగదును రైతు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పంట కాలవ్యవధి 25 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు ఉంటుందని సంవత్సరం మొత్తంలో కూడా రైతుకు ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు. పామాయిల్ చట్టం నిర్దేశించిన ప్రకారం 1993 ప్రకారం ప్రభుత్వమే పంటను కొనవలసి ఉంటుంది అని ఆయన తెలిపారు. దీనికి హార్టికల్చర్ అధికారులు శాస్త్రవేత్తలు నిత్యం పర్యవేక్షణ ఉంటుందని రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

సూచనలు ఇస్తున్న హార్టికల్చర్ అధికారి

పామ్ ఆయిల్ గెలలు

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణం

లింగాల,జూన్ 11 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాధారణమని, వారు చేసిన పనులే గుర్తింపునిస్తాయని అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ అన్నారు.మండల పరిధిలోని అప్పాయిపల్లికి సభావత్ వెంకటేష్ బదిలీ అవగా సర్పంచ్ విజయకృష్ణ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆత్మీయ వీడ్కోలు నిర్వహించారు.అప్పాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఏడు సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించిన సభావత్ వెంకటేష్ సాధారణ బదిలీలో భాగంగా ఆయనను శాలువాలతో సత్కరించి గ్రామాభివృద్ధికి తాను చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయకృష్ణమాట్లాడుతూ ప్రభుత్వశాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు,వీడ్కోలు సహజమని,తాను చేసిన తీరును బట్టి ప్రజల మనసులో ఉండిపోతారని అన్నారు.అప్పాయిపల్లి పంచాయతీ కార్యదర్శి సభావట్ వెంకటేష్ గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, తన విధులను సమర్థవంతంగా నిర్వహించి గ్రామానికి విశేష సేవలు అందించారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడే మంచిగుర్తింపు ఆఉద్యోగికి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఇందిరఎల్లస్వామి,సునీత శ్రీను,పార్వతి సురేష్, వెంకటయ్య,సలేశ్వరం,మూడవత్ కృష్ణ,పద్మ,నరేష్ గోస్కా, నరేష్ రాజు, మాజీ ఎంపీటీసీ కాశీనాథం,ఆమినొద్దీన్,మాజీఉపసర్పంచ్ పర్వతాలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సభావత్ వెంకటేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కార్యకర్తల ఇళ్లకు వెళ్లి భరోసా కల్పిస్తున్న ఎంపీ అరుణ

క్యార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది ఎంపీ డికె అరుణ

కృష్ణ, జూన్ 11 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు, జాతీయ బిజెపి ఉపాధ్యక్షురాలు డీకే అరుణ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శిస్తున్నారు. స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీని బలోపేతం చేసే అంశాలపై వారికి భరోసా కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో పర్యటించిన ఎంపీ డీకే అరుణమ్మ గ్రామంలోని బిజెపి మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు ఆర్.వెంకటేష్ ను కలిసి గ్రామ సమస్యల పై చర్చించారు. కొత్తగా ఎన్నికైన వార్డు మెంబర్లను సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ అత్యధిక కాలం 4,399 రోజులకు పైగా ప్రధానిగా సేవలందిస్తూ కొనసాగుతున్న మొట్టమొదటి ప్రధానిగా రికార్డులకెక్కారని ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తల సమస్యలు అడిగి తెలుసుకుని, పార్టీ వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాడాలని ఎంపీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, రతంగ్‌పాండురెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పగడకుల శ్రీనివాస్ రెడ్డి, జాతీయ కౌన్సిలర్ సభ్యులు అమర్దీక్షిత్, జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యాంసుందర్ గౌడ్, తిరుపతి రెడ్డి, బలరాం రెడ్డి, జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, మండల బీజేపీ అధ్యక్షులు నల్లె నర్సప్ప, మండల ప్రధాన కార్యదర్శులు దండు రాఘవేంద్ర సచిన్ భట్, మాజీ అధ్యక్షులు జెగ్గిలి హుసేనప్ప, మాజీ ఎంపీటీసీలు కొంకల్ వెంకటేష్, సోమ ప్రకాష్, సీనియర్ నాయకులు చాకలి మాదేవ్, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వార్డు మెంబర్లను సన్మానించిన ఎంపి డికె అరుణ

రైతుల తెచ్చిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశానాయక్

అచ్చంపేట, జూన్ 11, ప్రభాతవార్త: ఆరుగాలం పండించి రైతు వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్లు కొనుగోలు చేస్తున్న కేంద్రానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ కార్యదర్శి శంకర్ నాయక్, నాయకులు సైదులు సందర్శించారు.ఈసందర్భంగా దేశనాయక్ మాట్లాడుతూ. రైతులు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని వర్షాలు వస్తే తెచ్చిన ధాన్యం అంతా కూడా తడిసిపోయి ఇబ్బంది పడే పరిస్థితి ఉంటదని ఆరుగాలం పండించిన కష్ట ఫలితం కూడా రైతుకు దక్కదని వారు అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వర్షాకాలం ప్రారంభమవుతున్నది కావున పెట్టుబడికి లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధాన్యం డబ్బులు వెంటనే ఆ వారి అకౌంట్లో జమ చేయాలని అధికారులను కోరారు. పి ఏఎసిఎస్ చైర్మన్ నరసయ్య యాదవ్ ను అడగగా రైతులకు ఇబ్బంది లేకుండా వెంటనే కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఎప్పటికప్పుడు వారి అకౌంట్లో వాళ్ళు అమ్మిన ధాన్యం క్వింటాలలో ఆన్లైన్లో కొడుతున్న ప్రభుత్వం నేరుగా వారి అకౌంట్లో జమ చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శంకర్ నాయక్ జిల్లా నాయకులు వర్ధన్ సైదులు రైతులు తదితరులు ఉన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నేతలు

గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

నిధుల సద్వినియోగంకు రూపొందించాల్సిన జిపిడిపి (గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్), బీపీడీపీ (బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్), డిపిడిపి (డిస్టిక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్)పై జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు నిర్వహించిన వర్క్ షాప్‌లో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. గ్రామపంచాయతీలకు వివిధ పన్నుల ద్వారా వచ్చే జనరల్ ఫండ్ తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు, దాతల విరాళాలతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పక్కా ప్రణాళిక రూపొందించుకుంటేనే ఆయా నిధులను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. గ్రామ స్థాయిలో పనిచేసే సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమగ్ర జిపిడిపి రూపొందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సబ్‌కి యోజన, సబ్కా వికాస్ సైట్‌లో జిపిడిపి వివరాలను ఈనెల 30వ తేదీలోగా అప్లోడ్ చేయాల్సి ఉందన్నారు. వివిధ జాతీయ పంచాయతీ అవార్డులను పొందేలా గ్రామపంచాయతీలను సమగ్రంగా అభివృద్ధి చేసుకునేందుకు జిపిడిపి దోహదపడుతుంద న్నారు. ఇటీవల జిల్లాలోని కొన్ని గ్రామపంచాయతీలు జాతీయ పుర స్కారాలు పొందేందుకు నిర్దేశిత సూచీలో 90 మార్కులు సాధించి నామినేట్ కావడం జరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థాయి లైన్ డిపార్ట్మెంట్ అధికారులు జిపిడిపిల రూపకల్పనలో ఎంపీడీవోల సహకారం తీసుకోవాలని, వారి మార్గదర్శకత్వంలో ముందుకెళ్లాల న్నారు. అధికారుల అలసత్వంతో నిధులు వెనక్కి వెళితే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ వర్క్ షాప్ లో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిపిఓ శ్రీకాంత్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఓ ముషాహిదా బేగం, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన అధికారులు

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

గోడ పత్రికను విడుదల చేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూన్11,ప్రభాతవార్త: జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ దినోత్సవంకు సంబంధించిన గోడపత్రికలను సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. యాక్సెస్‌టు జస్టిస్,జస్ట్ రైట్స్‌ఫర్ చిల్డ్రన్స్ సంస్థలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశుసంక్షేమశాఖ అధికారిసునంద, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు చిన్నమ్మతామస్, డిసిపిఓ నరసింహ,కోఆర్డినేటర్ చంద్రశేఖర్,ఎడ్విన్‌థామస్, శ్రీలక్ష్మి,సోషల్ మొబిలైజర్స్ ధనలక్ష్మి, విజ్జులత, మద్దిలేటి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

పెద్దమందడి, జూన్ 11 ప్రభాతవార్త : మండల పరిధిలోని వీరేపల్లి గ్రామానికి చెందిన హరిజన్ పెద్ద సాయమ్మ మృతి చెందారు. ఈ విషయం స్థానిక సర్పంచ్ చిట్యాల వెంకటయ్య సమాచారం ఇచ్చారు. వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి సంతాపం తెలిపి మృతుడి కుటుంబానికి రూ. 5000ల ఆర్థిక సహాయం చేసినట్లు స్థానిక సర్పంచ్ చిట్యాల వెంకటయ్య తెలిపారు.

ఎమ్మెల్యేని కలిసిన సర్పంచులు

ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్‌లు

వెల్దండ, జూన్ 11 ప్రభాతవార్త:ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో గుండాల సర్పంచ్ జక్కుల శిరీష వెంకటేశ్ యాదవ్, కంటోనీపల్లి సర్పంచ్ మమత లక్ష్మణస్వామిలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికై అన్ని విధాల ఎమ్మెల్యే సహకరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలుక కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, కొమ్ము కృష్ణ, లింగంతో పాటు తదితరులు ఉన్నారు.

నేడు కల్వకుర్తిలో ఎమ్మెల్యే పర్యటన

కల్వకుర్తి, జూన్ 11 ప్రభాతవార్త:వెల్దండ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10:00 గంటలకు సర్పంచులకు, మండల స్థాయి మరియు డివిజన్ స్థాయి అధికారులతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 1:00 గంటలకు కల్వకుర్తి క్యాంపు కార్యాలయంలో మండల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించనున్నారు. 2:00 గంటలకు కల్వకుర్తి క్యాంపు కార్యాలయంలో సర్పంచులకు, మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని ఎమ్మెల్యే ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కాంప్లెక్స్ హెచ్ఎం, పాఠశాల హెడ్మాస్టర్ సూచన : ఎంఈఓ

కొల్లాపూర్,జూన్ 11, ప్రభాతవార్త : 2026,2027 అకాడమిక్ సంవత్సర పాఠశాల ప్రారంభం నుండి కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల వంట వారికి వంట మంచిగా చేయుటకు తగు జాగ్రత్తలు తీసుకొనుటకు నేడు ఉదయం 10 : 00 గంటలకు మీటింగ్ ఆర్ఐడి ప్రభుత్వ పాఠశాల యందు ఏర్పాటు చేసినట్లు కాంప్లెక్స్ హెచ్ఎం, పాఠశాల హెడ్మాస్టర్,ఎంఇఓ పి.ఇమాన్యుయేల్ తెలిపారు. ప్రతి కాంప్లెక్స్ హెచ్ఎం,ప్రతి పాఠశాల హెడ్మాస్టర్ ప్రతి పాఠశాల నుండి ఒక వంట మనిషి తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశము ఈ 2026,2027 అకాడమిక్ సంవత్సర పాఠశాలలు ప్రారంభం నుండి ప్రతి పాఠశాలలో వంటగది, వంటవారు, వంట పాత్రలు, వరకు ఉపయోగించే పదార్థాలు పరిశుభ్రత పాటించుటకు, మొదలగు సంబంధించిన విషయాలపై ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరుకూడ తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా నక్క మహేష్

నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

వనపర్తి, జూన్ 11, ప్రభాతవార్త: జిల్లా బిజెపి అధికార ప్రతినిధిగా మక్క మహేష్ కు నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అందజేశారు. వనపర్తి మున్సిపాలిటీకి చెందిన నక్క మహేష్ గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ 30 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది. ఈ క్రమంలో నక్క మహేష్ మాట్లాడుతూ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ప్రతినిధిగా నియమించిన జిల్లా అధ్యక్షులు డి.నారాయణ బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా కోర్ కమిటీ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని నాపై నమ్మకం ఉంచి నాకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ విస్తరణకు కృషి చేస్తానని కేంద్ర ప్రభుత్వ పథకాలు వనపర్తి జిల్లాలో పేర్లు మార్చి మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వ తప్పుడు ప్రచారంపై ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వాస్తవాలను జిల్లా ప్రజల దృష్టికి తీసుకురావ డానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కొనింటి శ్రీను

నవాబుపేట, జూన్ 11 ప్రభాతవార్త : జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎనుమనగండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొనింటి శ్రీనివాసులును నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కొనింటి శ్రీను మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ జిల్లా అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇచ్చిన హోదాకు నేను నిబద్ధతతో నిస్పక్షపాతంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు పసుల రాజు, శ్రీనివాసులు జిల్లా జనరల్ సెక్రెటరీ, బ్యాగరి విజయకుమార్ జిల్లా సెక్రటరీ, నవాబ్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, టీపిసిసి పోక్ పర్సన్ జహీర్ అత్తర్, టిపిసిసి సెక్రెటరీ అశోక్ యాదవ్, ఖాజా మైనుద్దీన్, శ్రీహరి,రమేష్ గౌడ్, మైనుద్దీన్, మల్లేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి

మహబూబ్ నగర్ ఎస్పీ జానకిని కలిసిన అడ్డాకల్ ఎస్ఐ కె.మురళి

మహబూబ్‌నగర్, దేవరకద్ర, జూన్ 11, ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకల్ పోలీస్ స్టేషన్‌కు ఇటీవల బదిలీపై వచ్చిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.ముళి గురువారం అడ్డాకల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రస్తుత ఎస్ఐ శ్రీనివాస్ నుండి అధికారికంగా ఛార్జ్ స్వీకరించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.జానకిని మర్యాదపూర్వకంగా కలిశారు. కె.మురళి పోలీసు శాఖలో చేరకముందు భారత సైన్యంలో (ఆర్మీ) సుమారు 18 సంవత్సరాల పాటు దేశ సేవలో విధులు నిర్వహించారు. అనంతరం 2020 సంవత్సరంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా తెలంగాణ పోలీసు శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్ గా చేరారు. పోలీసు శాఖలో చేరిన తర్వాత మదనాపూర్, మరికల్, కోదండాపూర్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించి విశేష అనుభవాన్ని సంపాదించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అడ్డాకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, చట్ట పరిరక్షణలో నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించే దిశగా కృషి చేస్తానని ఎస్ఐ కె.మురళి తెలిపారు.

మహబూబ్‌నగర్ ఎస్పీ జానకిని కలిసిన అడ్డాకల్ ఎస్ఐ కె.మురళి

పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి

చేగుంటలో హై మాస్ట్ లైట్స్ ప్రారంభించిన ఎంపీ డీకే అరుణ

హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎంపి డికె అరుణ

కృష్ణ,జూన్11 ప్రభాతవార్త : గ్రామంలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావడం శుభ పరిణామం అని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఈసందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి నాయకులు కలసి వస్తున్నారు ఇది అభినందనీయం అన్నారు. రోడ్డు మరమ్మతులకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కోవిడ్ సమయంలో రైళ్ల సంఖ్య తగ్గించారని, తర్వాత రైల్వే స్టాప్ ఏర్పాటు చేయాలని కోరగా మూడు రైళ్లు ఆగేలా చర్యలు తీసుకున్నట్లు ఎంపీ వివరించారు. దేశంలో రైలు సౌకర్యం పెద్ద ఎత్తున పెంచినట్లు తెలిపారు. ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతల స్వీకరణ తర్వాత రైల్వే స్టేషన్,లైన్ల అభివృద్ధి చేపట్టారని గుర్తు చేశారు. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకం కింద మన జిల్లాలో అన్ని రైల్వే స్టేషన్లు అభివృద్ధి జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, పగడాకుల శ్రీనివాస్, బలరాం రెడ్డి, తిరుపతి రెడ్డి, లక్ష్మీ శ్యామ్ సుందర్, కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం...

- ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేయండి

- కల్వకుర్తిలో అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మిక తనిఖీ

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

కల్వకుర్తి,జూన్11 ప్రభాతవార్త: సంక్షేమ పథకాల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన సంక్షేమ సేవలు అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.ఈసందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్, నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, క్యాటిల్ మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్ ఆయా పనుల పురోగతిని సమీక్షి ంచారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి ప్రాజెక్టు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి కావాలని, వాటి నిర్వహణలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మొదటగా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన కలెక్టర్, షాపుల కేటాయింపు విధానం, వినియోగ పరిస్థితులు,అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ వాణిజ్య సముదాయం ద్వారా స్థానిక యువతకు, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు విస్తరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న దుకాణాలను కార్పొరేషన్ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన కేటాయించి ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. నిర్మాణ పనుల పురోగతిపై ఇంజినీర్లతో మాట్లాడిన ఆయన, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే నిర్మాణ సామగ్రి, సిబ్బందిని పెంచి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.తదుపరి పట్టణంలోని క్యాటిల్ మార్కెట్‌ను సందర్శించిన కలెక్టర్ అక్కడి సదుపాయాలను పరిశీలించారు. పశువుల కొనుగోలు, విక్రయాల కోసం వచ్చే రైతులు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. మార్కెట్‌లో పరిశుభ్రతను కాపాడటంతో పాటు తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.అభివృద్ధి పనులు ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకురావాలంటే నాణ్యత, పారదర్శకత, సమయపాలన కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి పనిని బాధ్యతాయుతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అహ్మద్, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెటింగ్, ఐకెపి, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడి సెంటర్‌లను బలోపితం చేయాలి

ఫ్రీ ప్రైమరీ విద్యను అంగన్‌వాడీల నుండి తొలగించే నిర్ణయాన్ని ఉపసంహరించాలి

సిఐటియు రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులు...

సిఐటియు జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, మండ్ల రాజు

కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న యూనియన్ నాయకులు

వనపర్తి, జూన్ 11, ప్రభాతవార్త: తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్యన్ రమేష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులు, మండ్ల రాజు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలని, ఈ కేంద్రాలను అంగన్‌వాడీలకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం చేయాలని, ఐసిడిఎస్ ను బలోపేతం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ కు వేతనాలు చెల్లించాలని, 15 వేల ఖాళీ పోస్టులనన్నింటిని ఒకేసారి భర్తీ చేయాలని ఈ సమస్య పరిష్కారం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.18 వేల వేతనం పెంచాలని పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్లు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ఈపి 2020 చట్టాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఇచ్చిన సెల్ ఫోన్స్ పనిచేయట్లేదు, వీటిని వెంటనే వెనక్కి తీసుకోవాలి అన్ని యాప్స్, సౌకర్యాలతో 5జి నెట్‌వర్క్ ఫోన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని అమలు చేయాలని, అంగన్‌వాడి కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రీ ప్రైమరీ విద్య రద్దయితే సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా చేస్తామని తక్షణమే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్‌వాడి ఉద్యోగులపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.రాజు, సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, యూనియన్ జిల్లా కార్యదర్శి బి.కవిత, జిల్లా నాయకులు నాగేంద్రమ్మ, భాగ్య, రమాదేవి, కృష్ణవేణి, మంజుల, మహేశ్వరి, విజయ, గోవిందమ్మ, సుగుణ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

పెరిగిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలి

నిరసన తెలుపుతున్న డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు

వనపర్తి,జూన్ 11, ప్రభాతవార్త: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని చిట్యాల డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వద్ద గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్ ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్యతర గతి కుటుంబాలపై అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గ్యాస్ ధరలను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రేషన్ షాపుల ద్వారా ప్రజలకు గతంలో మాదిరిగా 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరారు. పేద ప్రజల జీవన వ్యయం తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళల సంక్షేమం, ఆహార భద్రత కోసం ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలపై స్పందించి, గ్యాస్ ధరల తగ్గింపు రేషన్ సరుకుల సరఫరాపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐద్వా నాయకులు, కార్యకర్తలు, తాహెర్ బేగం, వెంకటమ్మ ,మన్నెమ్మ, లక్ష్మి మ్మ, భారతి ,సత్యమ్మ, స్థానిక మహిళలు ,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉరి వేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

చిన్న చింతకుంట, జూన్ 11 ప్రభాతవార్త : ఉరి వేసుకొని విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న దుర్ఘటన చిన్నచింతకుంట మండ ల కేంద్రంలో గురువారం అర్ధరా త్రి 1 గం.ల సమయంలో చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరా ల ప్రకారం మండల కేంద్రంలో కృష్ణ తేజస్విని (19) ఇంటర్మీడియ ట్ పూర్తి చేసింది. ఈ విద్యార్థిని గురువారం అర్ధరాత్రి ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మృతిపై అనుమానం ఉన్నట్లు మృతురాలి తండ్రి కృష్ణయ్య ఫిర్యాదు చేయడంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి తెలిపారు.

భూపాల్ పార్థివదేహానికి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న మాజీమంత్రి డా.సి.లక్ష్మారెడ్డి

జడ్చర్ల, జూన్ 11, ప్రభాతవార్త : జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం నేరళ్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ముడా మాజీ డైరెక్టర్ రేవల్లె భూపాల్ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి భూపాల్ పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. మాజీమంత్రి డా.సి.లక్ష్మారెడ్డి వెంట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, ఇంతియాజ్ ఖాన్, నాగిరెడ్డి, శ్రీకాంత్, కరాటే శ్రీను పాల్గొన్నారు.

ప్రతిరోజు.. ప్రజలతో..

ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రతి సోమవారం ప్రజావాణి

మిగతా రోజుల్లోనూ ప్రజలకు అందుబాటులో

జిల్లా ఎస్పీ డి.జానకి

రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఒరవడికి శ్రీకారం

జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 11, ప్రభాతవార్త : ఇకపై ప్రజలకు ప్రతిరోజు జిల్లా పోలీస్ పాస్ అందుబాటులో ఉంటున్నారు. ఇప్పటికే ప్రతి సోమవారం ప్రజావాణితో ఎస్పీ కార్యాలయంలో అందుబాటులో ఉంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం మేరకు సోమవారం మినహా మిగతా రోజుల్లోనూ ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల పాటు ఎస్పీ జిల్లాపోలీస్ కార్యాలయంలో అందుబాటులో ఉంటున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ప్రతిరోజు జిల్లా పోలీస్ అధికారులను ఫిర్యాదుదారులు నేరుగా కలుసుకునే అవకాశం ఏర్పడింది.

సమస్యల తక్షణ పరిష్కారం..

ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు పోలీసు సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి కీలక నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే "ప్రజావాణి" కార్యక్రమంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా ఎస్పీ స్వయంగా ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను విని పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నారు. అదేవిధంగా ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా ఇతర పనిదినాల్లో ప్రతిరోజు మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా ఎస్పీ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వీకరించనున్నారు. వ్యక్తిగత, సామాజిక, న్యాయపరమైన అంశాలు, ఫిర్యాదులు, వినతిపత్రాలు తదితర విషయాలను ప్రజలునేరుగా జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ సమస్యలను నేరుగా వివరించే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధానఉద్దేశమని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం,పారదర్శకత పెరగడంతోపాటు పోలీసుశాఖపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేందుకు ఈ చర్య దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా ఎస్పీ డి.జానకి సూచించారు.

పిల్లలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

శిశు గృహాలను సందర్శించిన అథారిటీ కార్యదర్శి డి.ఇందిర

మహబూబ్‌నగర్, జూన్ 11, ప్రభాతవార్త : చిన్నారుల ఆరోగ్యం విషయంలో నిత్యం మానిటరింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి డి.ఇందిర సూచించారు. రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ లీగల్‌సర్వీసెస్ అథారిటీకార్యదర్శి డి.ఇందిర గురువారం జిల్లాలోని బాలసదన్, బాలరక్ష భవన్, శిశు గృహాలను సందర్శించారు.అక్కడి సదుపాయాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అక్కడి పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఎంఎస్ఆర్ ఆర్థిక సాయం

హన్వాడ, జూన్ 11, ప్రభాతవార్త : హన్వాడ మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన గొల్ల నాగయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించాడు. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మహబూబ్ నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఏప్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా రూ. 10వేలు వారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జె.వెంకటయ్య, అమ్మాపూర్ ఉప సర్పంచ్ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ కుమారుడు పాండు, వై. శ్రీనివాసులు, బొంగు మల్లేష్, చిన్న రాములు, రాజు, గ్రామ ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.